
www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
శనివారం
14-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 84
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

## ఆల్ ది బెస్ట్
### ఆత్మవిశ్వాసంతో పరీక్ష వ్రాయండి

- మీరు చదువుకున్న పాఠశాలకు, సిద్దిపేట జిల్లా కు మంచి పేరు తేవాలి
- మీ అమ్మ నాన్న ల ఆశయాలు నెరవేర్చండి
- "పది" ఫలితాల్లో అగ్రస్థానాన్ని నిలబెట్టాలి
- 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు శుభాశీస్సులు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

7







## డిజిటల్ పైలట్ ప్రాజెక్టుపై
# నీలినీడలు !?

3

### వైద్య, ఆరోగ్య శాఖలో నిర్లక్ష్యపు చెదలు



- సిబ్బంది లేకుండానే ప్రాజెక్టు ఎలా సాధ్యం ?
- రెండుసార్లు నోటిఫికేషన్ వేసినా పట్టించుకోని వైనం
- మంత్రి దామోదర ఇలాఖాలో పైలట్ ప్రాజెక్టు ప్రశ్నార్థకం?
- జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారా ?
- పోస్టులు భర్తీ చేస్తారా.. మరో నోటిఫికేషన్ వేస్తారా ?
- ఆరోగ్యశాఖ తీరుతో అభాసుపాలు


తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టు అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే గురువారం నాడు రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించారు. అంతా బాగానే ఉన్నా...సంగారెడ్డి జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం బాగానే ఉన్నా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాత్రం అభాసుపాలవుతోంది. ఎందుకంటే ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ ప్రాజెక్టును సంగారెడ్డి జిల్లా నుంచి ప్రారంభించడమే విడ్డూరంగా ఉంది. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ప్రాజెక్టు అమలుకు జిల్లాలో సరియైన సిబ్బంది లేకపోవడం, భర్తీ చేయాల్సిన పోస్టులను సకాలంలో నియామకం చేయకపోవడంలాంటి సమస్యలు వెంటాడుతున్నాయి. ఆరోగ్య శాఖలో పేరుకుపోయిన అవినీతి, అక్రమాలతో పాటు సిబ్బంది కొరత ఉండగా పైలట్ ప్రాజెక్టును ఎలా విజయవంతం చేస్తారో ఆ శాఖాధికారులే చెప్పాలి. జిల్లాలో రెండు పర్యాయాలు నోటిఫికేషన్ జారీ చేసినా ఇప్పటి వరకు పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్న ఆరోగ్యశాఖ పైలట్ ప్రాజెక్టును ఎలా నిర్వహించగలుగుతుందోననే అనుమానాలు కలుగుతున్నాయి.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# విజయోస్తు!
### నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు పరీక్ష
- ఐదు నిమిషాల ఆలస్యం వరకు అనుమతి
- హాజరుకానున్న 11267 మంది విద్యార్థులు 68 సెంటర్లు
- ఏప్రిల్ 16న ముగియనున్న ఎగ్జామ్స్

6



మెదక్ ప్రతినిధి, మార్చి13(సిరి న్యూస్) పదో తరగతి పరీక్షలకు జిల్లా విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాటు చేసింది. నేటి నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలు ఏప్రిల్ 16వరకు కొనసాగానున్నాయి. ఈ పరీక్షలకు మొత్తం జిల్లా వ్యాప్తంగా 11247మంది విద్యార్థులు హాజరుకానున్నారు.వీటిలో బాలురు 5577 మంది కాగా బాలికలు 5670 మంది ఉన్నారు.వీరి కోసం 68 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ కోసం 68మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 68మంది డిపార్ట్మెంటల్ అధికారులు,అదనపు డిపార్టుమెంటల్ అధికారులు ఒక్కరు కాగా పరీక్షల నిర్వహణ కోసం 630మంది ఇన్విజిలేటర్ల ను నియమించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగను న్నాయి.పోలీస్ స్టేషన్లలోని స్ట్రాంగ్ రూముల్లో ప్రశ్నాపత్రాలను భద్రప రిచారు. ఇదిలా ఉంటే, అని వార్య కారణాలతో 5 నిమిషాల వరకు ఆలస్యంగా చేరుకునే విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించే అవకాశం విద్యాశాఖ కల్పించింది. అయితే విద్యార్థులు పరీక్ష ప్రారంభం కావడానికి అర గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచిస్తున్నారు.

### జిల్లాలో గృహావసరాలకు ఎల్పిజి సిలిండర్ల కొరత లేదు

- జిల్లాలో 3,84373 కనెక్షన్లకు
- 16 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా
- ప్రజలు ఆందోళన చెందవద్దు
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

4



# కళ్యాణం కమనీయం

- వైభవంగా వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం
- వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి, అమ్మవారికి ఎదురుకోళ్ళు
- పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్
- రథోత్సవం, జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి: చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి

5









# రామాయపేటలో ఘనంగా ప్రారంభమైన పెద్దమ్మ జాతర

- కన్నుల పండుగగా పెద్దమ్మ-పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం
- భక్తి పారవశ్యంలో మునిగిన ప్రజలు
- రెండు రోజులపాటు ఉత్సవాలు
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రెండు చోట్ల ప్రత్యేక పూజలు

**రామాయంపేట మార్చి 13 (సిరి న్యూస్ )** రామాయంపేట మున్సిపాలిటీ నడిబొడ్డున వెలసిన శ్రీ జ్యేష్ఠ లక్ష్మీనారాయణ (శ్రీ పెద్దమ్మ తల్లి) ఆలయం వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ నెల 13 నుంచి ప్రారంభం అయ్యాయి. 34వ వార్షికోత్సవ జాతర ఉత్సవాలకు రామాయంపేట ముస్తాబైంది. ఈ నెల 13వ తేదీ నుండి రెండు రోజుల పాటు రామాయంపేట పట్టణం ఆధ్యాత్మిక పండగ వాతావరణాన్ని సంతరీ 0చుకుంటుంది. లోక కల్యాణార్థం నిర్వహించే ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు మొదటి రోజున పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన అమ్మవారి కళ్యాణ మహోత్సవం భక్తులకు కనువిందు చేసింది. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా మహిళలు నెత్తిన బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకునే దృశ్యం భక్తి పారవశ్యాన్ని తలపించింది. ఉత్సవాల సందర్భంగా పెద్దమ్మ దేవాలయ ఆవరణ అంతా విద్యుత్ దీపాలంకరణలతో ధగధగలాడుతోంది. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నప్రసాద వితరణ, మంచినీటి వసతి, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టారు. ఒగ్గు కథలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పట్టణ వీధులన్నీ మారుమోగాయి... మహిళలు సాయంత్రం పూట తీసిన బోనాల ఊరేగింపు ఆకర్షణగా నిలిచింది. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలు మట్టి కుండలో నైవేద్యం తీసుకొని డప్పు చప్పుల మధ్య పెద్దమ్మతల్లి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు దేవాలయ ప్రాంగణంలో పెద్దమ్మ-పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త ,వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, పుట్టిసందీప్, దేవుని రంజిత్, బైరం స్వప్న కుమార్, డాకి శ్యామల స్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి,మాజీ కౌన్సిలర్ దే మే యాదగిరి. పిట్ల ప్రకాష్, ఎనిశెట్టి అశోక్ గుప్తా, చింతల స్వామి, చింతల యాదగిరి, కంభంపాటి విప్లవ కుమార్, ఎమ్మెల్యే పి ఎస్ రంగ రాజాకిషన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాట్రియాల గ్రామంలో ఘనంగా పెద్దమ్మ జాతర

రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో శుక్రవారం నాడు పెద్దమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం పూట అమ్మవారి కళ్యాణం కమనీయంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కళ్యాణములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాకినాడ గ్రామానికి వెళ్లి పెద్దమ్మ జాతర ఉత్సవాలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిస్థితిలను గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తాను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావును,గ్రామ సర్పంచ్ ను, పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించారు.









# మెడికల్ బిల్లుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారు

- బిల్లుల ప్రక్రియ నిబంధనల మేరకు జరగలేదు
- సూపరిండెంట్ లతీఫ్ ముజాహిద్దీన్ పై ఏసీబీ తనిఖీలు చేశాం
- ఏసీబి డిఎస్పి సుదర్శన్ రెడ్డి


**మెదక్ ప్రతినిధి, మార్చి13(సిరి న్యూస్ )** మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లుల అలసత్వం వహిస్తున్నారన్న సమాచారంతో మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ఏసీబీ తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లు లకు సంబంధించిన ఫైల్స్ నిబంధన మేరకు జరగడం లేదని చేయలేదని, ఇన్వార్డ్ నమోదు తప్ప ఫైల్స్ ఔట్ వార్డు వివరాలు నమోదు చేయలేదని ఏసీబీ తనిఖీలో తేలింది. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ రియాంబర్స్ మెంట్ సూపరింటెండెంట్ లతీఫ్ ముజాహిద్దీన్ పై జరిగిన ఏసీబీ తనిఖీలు పూర్తయ్యాయి. శుక్రవారం మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. అనంతరం డీఎస్పీ సుదర్శన్ మీడియా తో మాట్లాడుతూ మెడికల్ రియాంబర్స్ మెంట్ సూపరింటెండెంట్ లతీఫ్ ముజాహిద్దీన్ బిల్లులు పర్వర్డ్ చేయడంలేదంటూ వచ్చిన సమాచారంలో ఆధారంగా తనిఖీల చేశారు. గత యేడు సెప్టెంబర్ లో బాధ్యతలు తీసుకున్న లతీఫ్ ముజాహిద్దీన్ వద్దకు 284 రాగా 116 బిల్లులు



పంపాల్సి ఉండగా పంపలేదని, బిల్లుల మంజూరు లో తృణమో ఫానమో లేనిదే బిల్లులు కావడం లేదంటూ వచ్చిన సంచారం ఆధారంగా ఏసీబీ అధికులు తనిఖీలు చేపట్టామని అన్నారు. బిల్లులకు సంబంధించి ఇన్వార్డ్ వివరాలు ఉన్నా ఔట్ వార్డు వివరాలు లేనట్టు ఏసీబీ తనిఖీలో తేలినట్లు వెల్లడించారు. సూపరింటెండెంట్ వద్దకు వచ్చిన బిల్లులను చేసి నేరుగా ఇచ్చినట్టు గుర్తించారు. ఫైళ్ళ కదలిక సక్రమంగా జరడంలేదని




గుర్తించినట్టు చెప్పారు. మెడికల్ రియాంబర్స్ మెంట్ బిల్లుల సక్రమంగా పాస్ కావడం లేదన్న సమాచారంతోనే సోదాలు చేశామని, పూర్తి నివేదిక సంబంధిత మెడికల్ హెడ్ ఆఫీస్ లో అందజేస్తామని తెలిపారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీత ను కూడా అధికారులు విచారించారు. విచారణ సంబంధించిన వివరాలను అన్ని కూడా ఏసీబీ ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.






# డిజిటల్ పైలట్ ప్రాజెక్టుపై నీలినీడలు !?


## వైద్య, ఆరోగ్య శాఖలో నిర్లక్ష్యపు చెదలు



- రెండుసార్లు నోటిఫికేషన్ వేసినా పట్టించుకోని వైనం
- మంత్రి దామోదర ఇలాఖాలో పైలట్ ప్రాజెక్టు ప్రశ్నార్థకం?
- జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారా ?
- పోస్టులు భర్తీ చేస్తారా...మరో నోటిఫికేషన్ వేస్తారా ?
- ఆరోగ్యశాఖ తీరుతో అభాసుపాలు

### సిబ్బంది లేకుండానే ప్రాజెక్టు ఎలా సాధ్యం ?

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్): రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ ఇలాఖాలో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ పైలట్ ప్రాజెక్టు అభాసుపాలు కానుందా అంటే అవుననే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇందుకు ఆ శాఖలో నెలకొన్న నిర్లక్ష్యం, సిబ్బంది కొరతే కారణమని స్పష్టమవుతోంది. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్టు అమలులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని మొత్తం 64 ప్రభుత్వ వైద్యశాలల్లో (జీజీ హెచ్-1, ఏరియా ఆసుపత్రులు-4, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు-5, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు-4, ప్రైమరీ హెల్త్ సెంటర్లు-31, బస్తీ దవాఖానాలు-19) సేవలు పొందేందుకు వచ్చే ప్రతి రోగికి సంబంధించిన పూర్తి ఆరోగ్య వివరాలతో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ను రూపొందించి డిజిటల్ హెల్త్ కార్డు జారీ చేయడానికి కసరత్తు చేయనున్నారు. రోగి ఆసుపత్రికి వచ్చిన మొదటి దశ నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ఓపీ, మెడికల్ ఆఫీసర్, ల్యాబ్, ఫార్మసీ వంటి అన్ని విభాగాల్లో రోగి వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో నమోదు చేసే విధంగా అవసరమైన ఐటీ సదుపాయాలు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మంత్రి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు సూచించారు. డిజిటల్ హెల్త్ కార్డు ద్వారా రోగి పూర్తి వైద్య చరిత్ర డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండటం వల్ల వైద్యులు తక్షణమే సరైన చికిత్స అందించడానికి సౌలభ్యం కలుగుతుందని మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న ఎన్‌సీడీ, కమ్యూనికేబుల్ డిసీజెస్, ఎంసిహెచ్, చైల్డ్ హెల్త్ సేవలు, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించి అవసరమైతే రిఫరల్ సిస్టమ్ ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ఇది ఉపయోగపడుతుంది.




### వివరాలు సరే సేవలు ఎలా ?

జిల్లాలోని ఆసుపత్రులకు వచ్చే రోగులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని నమోదు చేసేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే రోగుల వివరాలు సేకరించిన తర్వాత ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించేందుకు సరియైన సిబ్బంది లేకపోవడమే అసలు సమస్య. ఓవైపు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టును పకడ్బంధీగా అమలు చేయాలంటే పీహెచ్‌సీలలో, ఏరియా ఆసుపత్రుల్లో, అర్బన్ సెంటర్లలో ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది లేకపోవడం శోచనీయం. ఇందుకోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇప్పటికే రెండు పర్యాయాలు నోటిఫికేషన్లు జారీ చేసింది. కేవలం ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగానే రెండు పర్యాయాలు పోస్టుల భర్తీని చేపట్టలేదనేది నగ్నసత్యం. రెండో పర్యాయం విడుదల చేసిన నోటిఫికేషన్ సైతం ఈనెలతో రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో మరో మారు నోటిఫికేషన్ జారీ చేసే పరిస్థితి దాపురించింది. ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్య సేవలు సిబ్బంది కొరతతో సక్రమంగా అందడం లేదు. ఈ నేపథ్యంలో రోగుల పూర్తి వివరాలను డిజిటల్ రూపంలో సంక్షిప్తం చేసినా ఏం లాభం అని పలువురు విమర్శిస్తున్నారు.

### మంత్రివర్యా... సమస్యను పరిష్కరించరూ...

రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సొంత జిల్లా సంగారెడ్డి జిల్లాను డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక చేయడం సంతోషకరమైనా...మంత్రి ఇలాఖాలో ఆరోగ్య శాఖలో నెలకొన్న సమస్యలను ముందుగా పరిష్కరించకుండా పైలట్ ప్రాజెక్టుగా ఎలా ఎంపిక చేశారో అర్థంగాని పరిస్థితి. ఓవైపు రోగులు ఆసుపత్రుల్లో సరియైన వైద్య సేవలు అందుకోలేక పోతుంటే వారి ఆరోగ్య వివరాలను సేకరించి ప్రయోజనం ఏముందని ప్రశ్నిస్తున్నారు. భర్తీ చేయాల్సిన పోస్టులను రెండు పర్యాయాలు చేపట్టకుండా అటు జిల్లా కలెక్టర్, ఇటు ఆరోగ్య శాఖాధికారులు నిర్లక్ష్యం వహిస్తుంటే మంత్రి దామోదర రాజనర్సింహ చర్యలు తీసుకోకపోవడం పట్ల విమర్శలు తలెత్తుతున్నాయి. మరోవైపు రెండవసారి జారీ చేసిన నోటిఫికేషన్ సైతం రద్దయ్యే పరిస్థితి నెలకొంది. పీహెచ్‌సీలలో, అర్బన్ ఆసుపత్రుల్లో స్టాఫ్ నర్సులు లేకపోవడంతో ప్రసవాలను అర్హత లేకున్నా ఏఎన్ఎంలు చేయడం గమనార్హం. ముందుగా ఆసుపత్రుల్లో నెలకొన్న సిబ్బంది కొరతను భర్తీ చేస్తేనే పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలో అమలు విజయవంతం అవుతుందని ప్రజలు కోరుతున్నారు. అంతేగాకుండా పైలట్ ప్రాజెక్టును పకడ్బంధీగా అమలు చేయడంలో కలెక్టర్ ప్రాత చాలా కీలకం. కానీ ఆరోగ్య శాఖలో నెలకొన్న పరిస్థితిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా తాత్సారం చేయడంతో ప్రాజెక్టు విజయవంతం ఎలా చేస్తారో వేచిచూడాల్సిందే.



**Guidelines for recruitment of vacancies under National Health Mission**

1) Recruitment shall be done 97 post of vacancies in various categories as per the details enclosed in the District Sangareddy. On contract and out sourcing basis.
2) Applications are hereby invited by the District Selection Committee headed by the District Collector & District Magistrate Sangareddy from the eligible applicants to the vacant posts.


3) **Age:**
The minimum age is 18 years and the maximum age is 46 years in terms of G.O.Ms.No.30 dated 08-02-2024 of General Administration (Services-A) Department, Government of Telangana. The minimum and maximum age shall be reckoned as on 01.07.2024 with the following relaxations allowed for reckoning the maximum age limit as per rules in force:
(1)For S.Cs., S.Ts& BCs & EWS Relaxation of (05) years.
(2) For Ex-service men relaxation of (3) years and length of service in armed forces (applicable only for the posts of Medical Officers)
(3) For NCC (who worked as Instructor in NCC) relaxation of (3) years and length of service in NCC
(4) For Physically challenged persons relaxation of 10 (ten) years.

4) The suitable qualifications for the vacant posts shall be as per Government guidelines.

5) **Method of Recruitment**
Recruitment shall be done by the District Selection Committee on behalf of the concerned District Health Society, for all the vacant positions.
**For the posts of MLHPs., the guidelines for recruitment issued by this Office in Lr.Rc.No.96/NUHM/HWC/NHM/2017, dated: 06.09.2022 shall be followed (For age the guidance issued at "3)Age " shall be followed).**

Other than MLHP positions, the following guidelines shall be followed:

6) **Selection will be done on Merit Basis and based on the following criteria:**
(i) Merit Lists shall be prepared separately for each of the categories of posts.
(ii) Total marks are 100 of which 90 marks will be allotted basing on the marks obtained in qualifying examination and 10 marks will be awarded for the age. Weight-age for age will be reckoned from 18 years of age of the candidate. 0.5 mark will be awarded for one completed year of age with a maximum of 10 marks. The age will be reckoned as on 01-07-2024. (Example 1. If a candidate completes 20 years as on 01-07-2024, he/she will be awarded 1.0



**Details of Vacant posts and Eligibility criteria**

1) Recruitment shall be done 117 posts of vacancies (contract and Out sourcing) in various categories as per the details enclosed in the District Sangareddy. Recruitment shall be done by the District Selection Committee on behalf of the concerned District Health Society, for all the vacant positions
2) Applications are hereby invited by the District Selection Committee headed by the District Collector & District Magistrate Sangareddy from the eligible applicants to the vacant posts.
3) The minimum age is 18 years and the maximum age is 46 years in terms of G.O.Ms.No.30 dated 08-02-2024 of General Administration (Services-A) Department, Government of Telangana. The minimum and maximum age shall be reckoned as on 01.07.2024 with the following relaxations allowed for reckoning the maximum age limit as per rules in force:

(1) For S.Cs., S.Ts& BCs & EWS Relaxation of (05) years.
(2) For Ex-service men relaxation of (3) years and length of service in armed forces (applicable only for the posts of Medical Officers)
(3) For NCC (who worked as Instructor in NCC) relaxation of (3) years and length of service in NCC
(4) For Physically challenged persons relaxation of 10 (ten) years.

4) The suitable qualifications for the vacant posts shall be as per Government guidelines.

**5) How to Apply**

(i) Application forms along with instructions can be down loaded from the official web site of the Sangareddy District. **https://sangareddy.telangana.gov.in**
(ii) Filled in application form shall be submitted in person or through registered post to the respective District Medical & Health Officer Sangareddy District to which the candidate is applying. Applications which are received after due dates will be summarily rejected. District Selection Committee is not responsible for post delays.
(ii) Self attested copies of the following Certificates should be enclosed along with the application form:

| | |
|---|---|
| 1 | S.S.C /Date of Birth Certificate issued by the Competent Authority of the Government, for proof of age. |
| 2 | Intermediate or 10+ 2 examination. |
| 3 | Qualifying Examination Pass Certificate. |

# జిల్లాలో గృహావసరాలకు ఎల్పిజి సిలిండర్ల కొరత లేదు



- జిల్లాలో 3,84373 కనెక్షన్లకు
- 16 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా
- వంట గ్యాస్ సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- హోటల్స్, రెస్టారెంట్లలో అక్రమ గ్యాస్ నిల్వలపై దాడులు నిర్వహించి 44 సిలిండర్లను సీజ్ చేసాం
- సోషల్ మీడియాలో గ్యాస్ లేదని వదంతులు సృష్టిస్తే కేసులు చేస్తాం
- అనవసరంగా ఆందోళన చెంది అడ్వాన్సు గా బుకింగ్ చేసుకోవద్దు
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ ప్రతినిధి, మార్చి 13(సిరి న్యూస్)** మెదక్ జిల్లాల్లో గృహావసరాలకు ఎల్పిజి సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వెల్లడించారు.కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు తో కలిసి ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో 3,84373 కనెక్షన్లు ఉన్నాయని, 16 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందన్నారు హోటల్స్, రెస్టారెంట్లలో అక్రమ గ్యాస్ నిల్వలపై దాడులు నిర్వహించి 44 సిలిండర్లను సీజ్ చేసామన్నారు.ప్రజలు అనవసరంగా ఆందోళన చెంది అవసరానికి మించి అడ్వాన్సు గా బుకింగ్ చేసుకోవద్దనీ జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లాలో గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా సాధారణంగా మరియు నిరంతరాయంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్లో, హాస్టల్లో, ఓల్డ్ ఏజ్ హోమ్ లో, పాఠశాలల్లో, అత్యవసర సేవలలో గ్యాస్ కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆమె హెచ్చరించారు.తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేశామన్నారు. అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగదారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామన్నారు జిల్లా వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సమస్యలు ఉంటే 9391942254 నెంబర్ ను సంప్రదించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆమె గ్యాస్ వినియోగదారులకు సూచించారు.జిల్లాలో ఎక్కడైనా గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగే పరిస్థితులు లేదా అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించిన



పక్షంలో, సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.వినియోగదారుల హక్కులను పరిరక్షించడం మరియు పారదర్శకంగా సేవలు అందించడం ప్రతి గ్యాస్ ఏజెన్సీ యొక్క బాధ్యతగా గుర్తు చేశారు ప్రజలు గ్యాస్ కొరతపై వస్తున్న అపోహలను నమ్మకూడదని, జిల్లాలో గ్యాస్ నిల్వలు, సరఫరా పూర్తిగా సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు, ఆలస్యం లేదా ఇబ్బందులు ఎదురైన సందర్భంలో సంబంధిత అధికారులకు లేదా గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరచవచ్చని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో గ్యాస్ కొరత ఉందని వదంతులు పుట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు కూడా గ్యాస్ బుకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్యాస్ బుకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండి ఎలాంటి లింక్ లు వచ్చిన ఓపెన్ చేయకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ సైబర్ క్రైమ్ కు గురి కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, ఏపీఆర్ఓ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు !

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, మార్చి 13(సిరిన్యూస్):** జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల కొరకు ఎక్కడ లేదని, నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తూ, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శుక్రవారం హైద్రాబాద్ సచివాలయం నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎల్పిజి గ్యాస్ సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో ఎల్‌పి.జి గ్యాస్ కొరత ఉందన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, ప్రజలు అపోహలకు గురికాకూడదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా గ్యాస్ కొరత నమోదు కాలేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 810 ఎల్‌పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుండగా, మొత్తం కోటి 29 లక్షల ఎల్‌పి.జి కనెక్షన్లు ఉన్నాయని, రోజుకు సగటున 2.5 లక్షల సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అయితే అపోహల కారణంగా ప్రస్తుతం బుకింగ్స్ 72 శాతం వరకు పెరిగినట్లు పేర్కొన్నారు. గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సరఫరా కొనసాగుతుందని మంత్రి తెలిపారు. అపోహలను ఆసరాగా చేసుకుని గ్యాస్ నిల్వ చేయడం, మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్ చేయడం వంటి చర్యలకు ప్రభుత్వం కఠినంగా స్పందిస్తుందని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పరిస్థితులను పర్యవేక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. జిల్లాల వారీగా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి రోజువారీ




నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి మాత్రమే ఎల్‌పి.జి బుకింగ్ చేయాలని వినియోగదారులకు సూచించారు. అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేయకుండా అపోహలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించి లక్ష్యాలను సాధించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



### పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్

కళ్యాణోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి దంపతులు, కార్యనిర్వాహణ అధికారి శశిధర్ గుప్తా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వాహన సేవలతో పట్టు వస్త్రాలను తీసుకువచ్చి కళ్యాణోత్సవంలో సమర్పించారు.

### ఎడ్ల బండ్ల ప్రదర్శన ఆకట్టుకుంది

బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఆలయం చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. గ్రామస్థులు బండ్లను అందంగా అలంకరించి జై వీరభద్ర స్వామి నినాదాలతో ఆలయం చుట్టూ ప్రదర్శనగా తిప్పారు.

### భారీగా హాజరైన ప్రముఖులు

కల్యాణోత్సవం సందర్భంగా పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పఠాన్ చెరువు నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట సుధా, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.

# కళ్యాణం కమనీయం



- వైభవంగా వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం
- వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి, అమ్మవారికి ఎదురుకోళ్ళు
- పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్
- రథోత్సవం, జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి: చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి

**గుమ్మడిదల, మార్చి 13 (సిరి న్యూస్):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి (వీరన్నగూడ)లో జరుగుతున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం భక్తులకు కన్నుల పండుగగా నిలిచింది. ప్రధాన ఆలయం నుంచి వీరభద్ర స్వామిని గజవాహనంపై, భద్రకాళీ మాతను పల్లకి వాహనంపై ఊరేగింపుగా తీసుకొచ్చి సంప్రదాయబద్ధంగా ఎదురుకోళ్ళ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రంగురంగుల పూలతో అలంకరించిన కళ్యాణ మండపంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి, అమ్మవారికి కళ్యాణం జరిపించారు. ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ఆలయ కమిటీ ఈవో శశిధర్ గుప్తా, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ దంపతులు పెళ్లికి పెద్దలుగా వ్యవహరించారు. మంగళ వాయిద్యాల మధ్య స్వామివారు అమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేయగా, కొత్త పెళ్లికొడుకు వేషధారణలో స్వామివారు దర్శనమిచ్చి భక్తులను ఆకట్టుకున్నారు. అనంతరం స్వామివారిని పాత ఆలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి ప్రధాన ఆలయానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఉప్పునూతల యాదగిరి గౌడ్ ,మద్దెటి వీరస్వామి, పోతరాజు ఆశ సుధాకర్, మండలి శ్రీనివాస్ గౌడ్ , ఠాకూర్ బజరంగ్ సింగ్, పొన్నబోయిన రాజు, పూజారి కృష్ణ, కోటేశ్వర్ గౌడ్, భాజ భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్, మడుపతి శివ నాగులు, కౌన్సిలర్ లు చక్రపాణి, జైపాల్ రెడ్డి, విజయ లక్ష్మి, సురభి కుమార్ గౌడ్, నిర్మల, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ లు సురభి నాగేందర్ గౌడ్, గటాటి భద్రప్ప, విజయ భాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు మతన్ దారులు జగన్మోహన్ రెడ్డి, రవీంద్ర మూర్తి సోమయ్య, పూజారులు శివ నాగులు, శ్రావణ్ పాల్గొన్నారు.





### రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి

బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టమైన రథోత్సవం శనివారం రాత్రి ( ఆదివారం తెల్లవారుజామున) జరుగు తుందని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, కార్య నిర్వాహణ అధికారి శశిధర్ గుప్తా తెలిపారు. రథోత్సవం, జాతర కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.












# విజయోస్తు!

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు పరీక్ష
- ఐదు నిమిషాల ఆలస్యం వరకు అనుమతి
- హాజరుకానున్న 11267 మంది విద్యార్థులు 68 సెంటర్లు
- ఏప్రిల్ 16న ముగియనున్న ఎగ్జామ్స్

**మెదక్ ప్రతినిధి, మార్చి13(సిరి న్యూస్)** పదో తరగతి పరీక్షలకు జిల్లా విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాటు చేసింది. నేటి నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలు ఏప్రిల్ 16వరకు కొనసాగానున్నాయి. ఈ పరీక్షలకు మొత్తం జిల్లా వ్యాప్తంగా 11247మంది విద్యార్థులు హాజరుకానున్నారు.వీటిలో బాలురు 5577 మంది కాగా బాలికలు 5670 మంది ఉన్నారు.వీరి కోసం 68 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ కోసం 68మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 68మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు,అదనపు డిపార్టుమెంటల్ అధికారులు ఒక్కరు కాగా పరీక్షల నిర్వహణ కోసం 630మంది ఇన్విజిలేటర్ల ను నియమించారు.ఏవైనా ఇబ్బందులుంటే 9848214166/ 7989065388 నంబర్లతో జిల్లా జిల్లా హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేశారు.ఈ సారి రెగ్యులర్, ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం వేర్వేరుగా కాకుండా ఒకేచోట సెంటర్లు ఏర్పాటు చేసే విదంగా చర్యలు తీసుకున్నారు.పరీక్షల్లో కాపీయింగ్ జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగను న్నాయి.పోలీస్ స్టేషన్లలోని స్ట్రాంగ్ రూముల్లో ప్రశ్నాపత్రాలను భద్రపరిచారు. ఇదిలా ఉంటే, అని వార్య కారణాలతో 5 నిమిషాల వరకు ఆలస్యంగా చేరుకునే విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించే అవకాశం విద్యాశాఖ





కల్పించింది. అయితే విద్యార్థులు పరీక్ష ప్రారంభం కావడానికి అర గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచిస్తున్నారు.

### సీసీ కెమెరాల నిఘా నీడలో...

ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఉన్న గదిలోనే ప్రశ్న పత్రాల కవర్లను తెరవాల్సి ఉంటుంది.. సీసీ కెమెరాలు లేని పరీక్ష కేంద్రాల్లో తాత్కాలికంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. పోలీసు స్టేషన్లకు దూరంగా ఉన్న సీ- సెంటర్ల నుంచి ప్రశ్న పత్రాలను తరలించేందుకు పోలీసు భద్రతతో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయనున్నారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు, ఇన్విజిలేటర్లతో సహా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులేవరు సెల్ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకుండా నిషేధం విధించారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో తాగునీటి సదుపాయం కల్పించేలా చర్యలు చేపట్టారు. విద్యార్థులు ఎవరైనా అస్వస్థతకు గురైతే ప్రథమ చికిత్స అందించేందుకు అవసరమైన మందులతో ఏఎన్ఎంలు సిద్ధంగా ఉండేలా ఏర్పాట్లు చేపట్టారు.

## అల్ ది బెస్ట్.. ఆత్మవిశ్వాసంతో పరీక్ష వ్రాయండి

### డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ ఎమ్మెల్యే మెదక్



పదోతరగతి పరీక్షలు వ్రాస్తున్నవిద్యార్థిని,విద్యార్థులకూ డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు శుభాశీస్సులు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నానన్నారు. పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించామని.. ఇందుకు విద్యా శాఖ యంత్రాంగంతో కలసి సమీక్ష నిర్వహించి, అన్ని వసతులు కలిపించామని చెప్పారు మీరు కూడా కష్ట పడి చదివారు..మీ కష్టం వృధా కాదు... మీ భవిష్యత్తు పునాది పదవ తరగతే'"అని.. "ఇష్టపడి... ఆత్మవిశ్వాసం తో పరీక్షలు వ్రాయండి... ఉత్తమ ఫలితాలు సాధించి మెదక్ నియోజకవర్గం 100శాతం ఉత్తీర్ణత సాధించాలి " అని ఆకాంక్షించారు. మీ అమ్మ నాన్నల ఆశయాలను, మీ ఉపాధ్యాయుల సంకల్పాన్ని నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. మీరు విజేతలుగా నిలవాలని ఆశీర్వదిస్తూ నేను ఉత్తరాలు పంపించాను . టెలికాన్ఫరెన్స్ నిర్వహించాను, వాటికి మీ నుంచి, మీ తల్లిదండ్రుల నుంచి విశేషమైన స్పందన రావడం నాకు ఆనందాన్ని కలిగించింది. మీకు ప్రతి రోజు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహించి అల్పాహారం ఏర్పాటు చేపించాను, డిజిటల్ కంటెంట్ బుక్స్ పంపించాను, మీరు మంచి ఉత్తీర్ణత సాధించేలా ఎప్పటికప్పుడు విద్యా శాఖ అధికారులతో మాట్లాడాను.. మంచి మార్కులు సాధించిన వారికి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొంది ఉన్నత విద్య చదువుతున్నారు. మీరంతా ఏకాగ్రత తో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని కోరుతూ శుభాశీస్సులు.

## అరగంట ముందే చేరుకోవాలి:డిఈఓ విజయ



పదో తరగతి పరీక్షలు కట్టుది ట్టంగా కొనసాగేలా పకడ్బందీ. చర్యలు తీసుకున్నాం. విద్యా రులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు కనీసం అర గంట ముందుగా చేరుకోవాలి. వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు భయం వీడి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా అవస రమైన జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

### పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించనున్నారు. పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తారు. పరీక్ష కొన సాగేంత వరకు కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్, కంప్యూ టర్ సెంటర్లను మూసి వేయించనున్నా రు. నివాస ప్రాంతాల మధ్యలో ఉన్న పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. పరీక్ష విధుల్లో ఉండే సిబ్బంది తప్పనిసరిగా ఫొటో గుర్తింపు కార్డు ధరించే విధంగా ఆదేశాలు జారీ చేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు గంట ముందుగా కేంద్రాలకు చేరాలని అధికారులు సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద డీఈవో, ఎంఈవోల సెల్ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు..

### వాట్సాప్ లో హాల్ టికెట్లు


విద్యార్థుల హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేందుకు వీలుగా వెబ్సైట్లో అందుబాటులో ఉంచారు. ప్రభుత్వ పరీక్షల విభాగం కూడా పాఠశాలలకు హాల్ టికెట్లు పంపించే విధంగా చర్యలు తీసుకుంది. విద్యార్థులకు జారీ చేసే హాల్ టికె ట్లపై క్యూఆర్ కోడ్ ఉండనుంది. తమ హాల్ టికెట్ పై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే పరీక్ష కేంద్రం ఎక్కడ ఉంది? ఎంత దూరంలో ఉందనేది తెలుసుకోవచ్చు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను పొందడానికి వాట్సాప్ నంబర్ 800635800 6కు హాయ్ అని టైప్ చేసి, ఎస్ఎస్సి హాల్ టికెట్ మార్చి-2026 అని మెసేజ్ చేసినా హాల్ టికెట్ పంపించనున్నారు.

# ఆల్ ది బెస్ట్

## ఆత్మవిశ్వాసంతో పరీక్ష వ్రాయండి

- మీరు చదువుకున్న పాఠశాలకు, సిద్దిపేట జిల్లా కు మంచి పేరు తేవాలి
- ఉపాధ్యాయుల కృషి ని , మీ అమ్మ నాన్న ల ఆశయాలు నెరవేర్చండి..
- "పది" ఫలితాల్లో అగ్రస్థానాన్ని నిలబెట్టాలి
- 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు శుభాశీస్సులు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట మార్చి 13 (సిరి న్యూస్)** రేపటి నుండి ప్రారంభం అయ్యే పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు శుభాశీస్సులు తెలిపారు... ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నా. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించామని.. ఇందుకు విద్యా శాఖ యంత్రాంగంతో కలసి సమీక్ష నిర్వహించి, అన్ని వసతులు కలిపించామని చెప్పారు ""మీరు కూడా కష్ట పడి చదివారు..మీ కష్టం వృధా కాదు... మీ భవిష్యత్తు పునాది పదవ తరగతే""అని.. "ఇష్టపడి... ఆత్మవిశ్వాసం తో పరీక్షలు వ్రాయండి... ఉత్తమ ఫలితాలు సాధించి సిద్దిపేట నియోజకవర్గం 100శాతం ఉత్తీర్ణత సాధించాలి " అని ఆకాంక్షించారు. మీ అమ్మ నాన్నల ఆశయాలను, మీ ఉపాధ్యాయుల సంకల్పాన్ని నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. మీరు విజేతలుగా నిలవాలని ఆశీర్వదిస్తూ నేను ఉత్తరాలు పంపించాను . టెలికాన్ఫరెన్స్ నిర్వహించాను, వాటికి మీ నుంచి, మీ తల్లిదండ్రుల నుంచి విశేషమైన స్పందన రావడం నాకు ఆనందాన్ని కలిగించింది. అదే విదంగా మీకు ప్రతి రోజు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహించి అల్పాహారం ఏర్పాటు చేపించాను, డిజిటల్ కంటెంట్ బుక్స్ పంపించాను, మీరు మంచి ఉత్తీర్ణత సాధించేలా ఎప్పటికప్పుడు విద్యా శాఖ అధికారులతో మాట్లాడాను.. మంచి మార్కులు సాధించిన వారికి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొంది ఉన్నత విద్య చదువుతున్నారు. మీరంతా ఏకాగ్రత తో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని కోరుతూ శుభాశీస్సులు...






# హోటల్, రెస్టారెంట్ లో డొమెస్టిక్ సిలిండర్




- **సివిల్ సప్లై స్పెషల్ టాస్క్ ఫోర్స్ ప్రత్యేక అధికారులు దాడులు**

**నర్సాపూర్ మార్చి 13 (సిరి న్యూస్)**రాష్ట్రంలో సిలిండర్ ల కొరత ఉండటంతో గ్యాస్ సిలిండర్లు వినియోగదాలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్లు హోటల్ రెస్టారెంట్లు టి స్టాల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఇతర వాణిజ్య సముదాయాలలో వాడుతున్నారని సివిల్ సప్లై స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో చేయడంతో వివిధ కంపెనీలకు చెందిన సిలిండర్లను పట్టుకున్నట్లు సివిల్ సప్లై స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఉమ్మడి మెదక్ జిల్లా డిఎస్పి వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని పలు హోటల్ రెస్టారెంట్లు టీ స్టాల్ ఇతర వాణిజ్య సముదాయాల లో దాడులు చేయగా గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను సిలిండర్లు దొరికాయి వాటిని స్వాధీనం చేసుకొని స్థానిక హెచ్ పి గ్యాస్ గోదాం కు తరలించినట్లు తెలిపారు.గ్యాస్ కొరత ఉండ దంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులను చేసినట్లు చెప్పారు. దాడులు ఇకనుంచి నిరంతరం కొనసాగుతాయని గ్యాస్ కొరత ఉండటంతో గృహ అవసరాలకు ఉపయోగించే గ్యాస్ ను ఇతర వాణిజ్య దుకాణాలను ఉపయోగిస్తే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ దాడులలో సివిల్ సప్లై స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిఐ పండరి, ఏ ఎస్ ఓ నిసార్, జిల్లా సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ నరసింహులు, డీటీలు నాగరాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ ను సన్మానించిన టీయూడబ్ల్యూజే బృందం



**మెదక్ మార్చి,13(సిరిన్యూస్)** మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ ను టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి డైరీ అందజేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు, యూనియన్ సీనియర్ నాయకులు, జర్నలిస్టులు ఫరూక్ హుస్సేన్, మురళీధర్, ఖయ్యుం, రాజశేఖర్, లక్ష్మినారాయణ, నర్సింలు, అల్లాడి శేఖర్, కృష్ణమూర్తి, ముజీబ్ తదితరులున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

- **శంకర్ తండా ప్రభుత్వ పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు**



**శివంపేట మార్చ్ 13, ( సిరి న్యూస్ )** శివంపేట్ మండల పరిధిలోని శంకర్ తండా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక రోజు పాటు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి, తమ నాయకత్వ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల వాతావరణం ఒక్కరోజు పండుగగా మారిపోయింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా దీక్షిత,వైష్ణవి, సింధుజ,లోకేష్, నవీన్ కుమార్ శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్ గా శ్రీదేవి, శాన్విక వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తరగతుల్లో పాఠాలు బోధిస్తూ,తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. బోధనలో వారు చూపిన నైపుణ్యం, ఆత్మవిశ్వాసం అందరినీ మెప్పించింది. విద్యార్థులు పాఠ్యాంశాలను సృజనాత్మకంగా వివరించడం, తరగతిలో క్రమశిక్షణ పాటించేందుకు చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం, సమన్వయ నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల ఉపాధ్యాయ బృందంఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించింది.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించేందుకు ప్రేరణనిస్తాయని ప్రధానోపాధ్యాయులు రేణుక మాల, అంగన్వాడీ టీచర్ విజయ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మంజుల,రేణుక,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాహకుల లోపం.. వినియోగదారులకు శాపం



**మెదక్ మార్చి,13(సిరిన్యూస్)** మెదక్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో గ్యాస్ వినియోగదారుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. గ్యాస్ కొరత లేదని అధికారులు చెబుతున్నప్పటికీ, సిలిండర్ కోసం వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూలలో నిలబడాల్సి వస్తోంది.ఫోన్ ద్వారా బుకింగ్ సరిగా కాకపోవడం, ఓటీపీ సమస్యలు తలెత్తడం వల్ల వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అంతేకాకుండా అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్ ప్రాంతంలో జరుగుతున్న ఉద్రిక్తతల ప్రభావం కూడా సరఫరాపై పడుతున్నట్లు చెబుతున్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డోర్ డెలివరీ సరిగా చేయడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజలు ఏజెన్సీల వద్దకు వెళ్లి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించి వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు అధికారులను, ఇటు గ్యాస్ ఏజెన్సీలను కోరుతున్నారు.





# 15 వార్డులో మౌలిక వసతుల కల్పన మా ధ్యేయం

- **కౌన్సిలర్ ప్రమీల సంజీవరెడ్డి**



**గుమ్మడిదల, మార్చి 13 (సిరి న్యూస్) :** ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తమ ధ్యేయమని గుమ్మడిదల పురపాలక సంఘం 15 వార్డు కౌన్సిలర్ ప్రమీల సంజీవరెడ్డి తెలిపారు. వార్డులో వీధి దీపాలకు కరెంటు స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వెంటనే స్పందించిన కౌన్సిలర్ ప్రమీల సంజీవరెడ్డి స్తంభాలను శుక్రవారం ఏర్పాటు చేయించారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ఎప్పుడూ ముందుంటామని అన్నారు. 15వ వార్డు ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక వసతిని అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్డులో ఎక్కడైనా సమస్యలు ఉన్నా వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ముఖ్యంగా వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు రాత్రి వేళల్లో సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు వీధి దీపాల ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించామని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని



అన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తుల రమేష్, బీఆర్ఎస్ యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, అర్జున్ గౌడ్, విద్యుత్ సిబ్బంది పండరి తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థులకు ఉచిత ప్రయాణం

- బాలురకు హాల్ టికెట్ తో ఉచిత ప్రయాణం
- బాలికలకు ఆధార్ కార్డుతో ఉచిత బస్ ప్రయాణం
- జిల్లా విద్యాధికారి విజయ

**మెదక్ మార్చి, 13(సిరిన్యూస్)** శనివారం నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను రాయనున్న విద్యార్థులకు జిల్లా విద్యాధికారి విజయ బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.., పదవ తరగతి (బాలుర)విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు వెళ్ళేటపుడు బస్ కండక్టర్ కు బస్ పాస్, పదవ తరగతి హాల్ టికెట్ చూపించి రూట్ తో సంబంధం లేకుండా ఉచిత ప్రయాణం , అని బాలికలకు ఆధార్ కార్డు తో ఉచిత బస్ ప్రయాణం పొందవచ్చన్నారు.విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా, ధైర్యంగా ఆత్మ విశ్వాసంతో పరీక్షలు వ్రాయాలని సూచించారు.పరీక్షలకు ముందు సరైన ప్రణాళికతో చదవడం, సమయపాలన పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు చేసిన చదువుపై నమ్మకం ఉంచి ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ వారికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు. జిల్లా యంత్రాంగం పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు విద్యార్థులకు సంబంధించిన బస్సు పాస్ తో పాటు హాల్ టికెట్ బస్ కండక్టర్కు చూపించినట్లయితే వారి సంబంధించిన రూట్ తో సంబంధం లేకుండా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. జిల్లాలోని 68 పరీక్షా కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించామని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. 11,247 మంది విద్యార్థులు, 100 ప్రైవేటు విద్యార్థులు ఈ సందర్భంగా పరీక్షలు రాయనున్న ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించి తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా విద్యాధికారి విజయ ఆకాంక్షించారు. 10 వతరగతి పట్టా విద్యార్థుల జీవితానికి తొలి పట్టా అని పేర్కొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ఝరాసంఘం, మార్చ్ 13{సిరిన్యూస్}** కుప్పానగర్ గ్రామంలో గల యం పి పి యస్ లో స్వయం పాలన దినోత్సమ్ మరియు ఫుడ్ ఫెస్టివల్ ఎంతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బ్లాక్ బోర్డు పై పాఠాలు చెప్తుంటే విని ఉపాధ్యాయులు ఎంతో సంబరపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలవలన ఉపాధ్యాయులు తమకోసం ఎంత కష్టపడతారో వారికీ అర్థము అవుతుంది మరియు వారిలో నాయకత్వ గుణాలు గుర్తించే అవకాశం ఉంటుంది. పది మందిలో నిర్భయంగా మాట్లాడగలుగుతారు.ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు తమ ఇంటినుండి వండి తెచ్చిన ఆహార పదార్థాలు ఒకరికొకరు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, ఉపాధ్యాయులు ఈశ్వరమ్మా, ప్రజ్ఞశ్రీ, నాగరాణి, సంగీత, సంతోష్ కుమార్, సి ఆర్ పి షఫీయొద్దీన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి



**గుమ్మడిదల మార్చి 13( సిరి న్యూస్ ):** ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆకాంక్షించారు. పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలోని మొదటి వార్డులో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి దేవాలయాల నిర్మాణం భక్తులకు ఆధ్యాత్మిక బలం ఇచ్చే అంశమని అన్నారు. దేవాలయాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని గ్రామాభివృద్ధికి కూడా ఇవి కేంద్ర బిందువులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి సహకరించిన సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మరియు గ్రామస్థులను ఎమ్మెల్యే అభినందించారు. అమ్మవారి కృపతో ఈ ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో జీవించాలని ఆయన కోరుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి కౌన్సిలర్లు ప్రమీల, చూర్ణం చక్రపాణి, అభి శెట్టి రాజశేఖర్, మురళి, సురభి కుమార్ గౌడ్, సంజీవరెడ్డి మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, దీపా నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లలిత, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, అలేటి శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు, నరహరి, దేవేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, మంద భాస్కర్ రెడ్డి, హుస్సేన్, మొగులయ్య, ట్రస్టు సభ్యులు సూర్యనారాయణ జైపాల్ రెడ్డి, కర్ణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# కానుకుంటలో శ్రీమొల్ల మాంబ జయంతి వేడుకలు



**గుమ్మడిదల, మార్చి 13 (సిరి న్యూస్):** గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి శ్రీ మొల్ల మాంబ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు కుమ్మరి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మొల్ల మాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. కుమ్మరి కులస్తులకు సబ్సిడీ రూపంలో రుణాలతో పాటు కుండల తయారీకి ఆధునిక పరికరాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని గ్రామాలలో కుల సంఘం భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం స్థలాలతో పాటు నిధులను కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కానుకుంట గ్రామ వార్డు మెంబర్ కుమ్మరి పెంటేష్, గ్రామ అధ్యక్షుడు మహేష్, కె. ప్రభాకర్, కె. వీరబాద్రరయ్య, కె. చింటూ, కె. శ్రీను, కె. భాస్కర్ కుమ్మరి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పటాన్‌చేరు సర్కిల్‌లో ఈ-వేస్ట్ సేకరణ డ్రైవ్

**రామచంద్రపురం (సిరి న్యూస్, మార్చి 13):** పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడంతో పాటు ఈ-వేస్ట్‌ను సురక్షితంగా నిర్వహించేందుకు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పటాన్‌చేరు సర్కిల్-46, శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం మార్చి 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. వాడుకలో లేకపోయిన లేదా పాడైన విద్యుత్, ఎలక్ట్రానిక్ పరికరాలు ఈ-వేస్ట్‌గా పరిగణించబడతాయి. కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, ఫ్రిజ్‌లు, టెలివిజన్లు, లైట్లు, బ్యాటరీలు వంటి పరికరాలను నిర్లక్ష్యంగా పారవేయడం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తమ వద్ద ఉన్న పాత లేదా ఉపయోగంలో లేని ఎలక్ట్రానిక్ వస్తువులను ఇవ్వడానికి పటాన్‌చేరు మునిసిపల్ కార్యాలయం, తెల్లాపూర్ మునిసిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను సంప్రదించి ఈ-వేస్ట్‌ను అందజేయాలని అధికారులు సూచించారు. ప్రజలు, సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేసింది.

# షెడ్యూల్డ్ కులాల ఆర్థిక అభివృద్ధికి 409 యూనిట్ల లక్ష్యం

**▪ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**సంగారెడ్డి,మార్చి 13 (సిరిన్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న షెడ్యూల్డ్ కులముల కార్యాచరణ ప్రణాళిక 2025-26లో భాగంగా సంగారెడ్డి జిల్లాకు బ్యాంకు సంబంధిత స్వయం ఉపాధి పథకాల కింద 409 యూనిట్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఇందుకు రూ.821.00 లక్షల ఆర్థిక సహాయం అందించనుండగా, జిల్లాలోని 409 కుటుంబాలకు ఈ పథకాల ద్వారా లబ్ధి చేకూరనుంది. ఈ పథకాల ద్వారా లబ్దిదారులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

**జిల్లా లక్ష్యాలు**

జిల్లాలో ఈవీ ద్విచక్ర వాహనాలు - 257 యూనిట్లు, ఈవీ మూడు చక్రాల వాహనాలు (సరుకు/ప్రయాణికుల రవాణా) - 125 యూనిట్లు, సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్, వ్యవసాయ సంబంధిత పరికరాలు - 27 యూనిట్లు కాగా మొత్తం 409 యూనిట్లు ఉన్నాయి. అయితే ఇందుకు కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000 లోపు ఉండాలి. రవాణా పథకాల కోసం జూలై 1 నాటికి 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. వ్యవసాయ ఆధారిత పథకాల కోసం 21 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. సోలార్ యూనిట్ పథకం కోసం కనీసం 2 ఎకరాల భూమి ఉండాలి. బోరుబావిలో నీరు ఉండాలి. ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవా ద్వారా), కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తీసినది), శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా పథకాల కోసం), పట్టాదారు పాస్ పుస్తకం (వ్యవసాయ పథకాల కోసం), బోరుబావిలో నీరు ఉన్నట్లు పంచాయతీ కార్యదర్శి ధృవీకరణ (సోలార్ యూనిట్ కోసం),సదరం సర్టిఫికెట్ (దివ్యాంగులకు), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో జతపరచాలన్నారు. కాగా ఈవీ ద్విచక్ర వాహనాల పథకంలో జోమాటో,స్విగ్గి,రాపిడో,యూబర్ వంటి సేవల్లో పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఒక కుటుంబంలో ఐదేళ్లలో ఒకరికి మాత్రమే స్వయం ఉపాధి పథకం మంజూరు చేస్తారనీ,దళిత బంధు పథకం లబ్ధిదారులు అర్హులు కారని తెలిపారు. నైపుణ్యం, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందనీ, రవాణా పథకాల కోసం డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరన్నారు. మొత్తం లక్ష్యంలో దివ్యాంగులకు 5 శాతం, మహిళలకు 33⅓ శాతం కేటాయింపు ఉంటుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 17 నుండి 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు https:// tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో పూర్తి చేసిన దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని సంబంధిత పత్రాలతో పాటు గ్రామీణ ప్రాంతాల వారు ఎంపీడీవో కార్యాలయానికి, పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# మాదక ద్రవ్యాల నిరోధానికి శాఖల సమన్వయం అవసరం

**▪ జిల్లా అడిషనల్ కలెక్టర్ పాండు**



**సంగారెడ్డి, మార్చి 13(సిరిన్యూస్) :** యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పటిష్టమైన చర్యలతో జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ పాండు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌తో కలిసి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల రవాణా చేసినా, వినియోగించినా ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలోని అన్ని కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కావొద్దని, ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.అర్బన్, రూరల్ అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, బస్ స్టాండ్లు, డ్రగ్స్ వినియోగానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో డ్రగ్స్, గుడుంబా తదితర మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిరోధక కమిటీలు పటిష్టమైన నిఘాతో పని చేయాలన్నారు. సమావేశంలో డ్రగ్స్ నిరోధానికి వివిధ కళాశాలలు, వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో గీతం యూనివర్సిటీ, మహేశ్వర మెడికల్ కళాశాల, ఎమ్మెన్నార్ విద్యాసంస్థలు, వోక్సిన్ యూనివర్సిటీ ప్రతినిధులు, డీడబ్ల్యువో, డీసీహెచ్ఎస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఆర్టీసీ, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు




**గుమ్మడిదల, మార్చి 13( సిరి న్యూస్):** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించినట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆధార్ సెంటర్ నిర్వాహకులు దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని ప్రజలు ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ, వ్యక్తిగత వివరాల సవరణ వంటి సేవలు ఇకపై స్థానికంగానే అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు సరెడ్డిగారి పద్మ, ఆకుల మాధవి, కత్తుల రమేష్, అభిశెట్టి రాజశేఖర్, మేడిపల్లి మురళి, ఆర్ల కిషన్, బెంబడి సంజీవ రెడ్డి, నాయకులు చిమ్ముల నరేందర్ రెడ్డి, సారెడ్డిగారి వెంకట్రాంరెడ్డి, హుస్సేన్, తుపాకుల రాజు, మద్ది శేఖర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

**ఆధార్ సెంటర్ తో తొలగిన ఇబ్బందులు**

ఆధార్ సెంటర్ ని ఏర్పాటు చేయడం వల్ల గుమ్మడిదల మండల ప్రజలతో పాటు గుమ్మడిదల మున్సిపాలిటీలో ఉన్న గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలిగాయి. ఈ విషయమై గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి మున్సిపల్ చైర్మన్ గుమ్మడిదలలో నూతన ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయడంతో ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అధికారిక కార్యక్రమాలకు ఆధార్ కార్డు అత్యంత కీలకమైనదిగా ఉండటంతో మండల పరిధిలో ఆధార్ సేవలు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలిగిపోయాయి.

# సంగారెడ్డిలో ఇఫ్తార్ విందు ఏర్పాట్లు

- పరిశీలించిన తూర్పు భరత్ సాయి రెడ్డి
- ఈనెల 15న జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు
- సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ గ్రౌండ్ లో ఇఫ్తార్ విందు



**సంగారెడ్డి, మార్చి 13(సిరిన్యూస్):** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 15న ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించనున్నారు. సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ మైదానం వేదికగా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. జగ్గారెడ్డి కుమారుడు తూర్పు భరత్ సాయిరెడ్డి మిలాద్ మైదానం వద్దకు వచ్చారు. ఇఫ్తార్ విందుకోసం జరుగుతున్న ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షఫీ హాఫీజ్ తో కలిసి ఇఫ్తార్ విందుకోసం కొనసాగుతున్న పనులను చూశారు. వేల సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరుకానుండటంతో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నారు. ఈసారి కూడా భారీ స్థాయిలో ఇఫ్తార్ విందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే దాదాపుగా పనులు పూర్తికావొచ్చాయి. ఈ పనులన్నింటినీ భరత్ సాయి రెడ్డి దగ్గర ఉండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నేతలు బబ్బు, తాహేర్, ఆరిఫ్, మొయిజ్, నవాజ్, ఫయాజ్, ఆమీన్, ఫైజ్, నదీమ్, బాబా, అన్వర్, కౌసర్, షఫీ, యాదుల్ల, యావర్, అఫ్సర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, శాంతి పాల్గొన్నారు.

# పటాన్ చెరువు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మహిపాల్ రెడ్డి



**గుమ్మడిదల, మార్చి 13 (సిరి న్యూస్):** పటాన్ చెరువు నియోజకవర్గ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా గుమ్మడిదల గ్రామానికి చెందిన పడమటి మహిపాల్ రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం పటాన్ చెరులో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చైర్మన్ శివానందం సమక్షంలో గుమ్మడిదల గ్రామానికి చెందిన పడమటి మహిపాల్ రెడ్డి, వీరన్నగూడెం గ్రామానికి చెందిన బిక్షపతి ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడమటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు మరియు వ్యాపారులు మార్కెట్ యార్డులో ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం, తూకం వ్యవస్థ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవడం, రైతులు తమ పంటలను సరైన ధరలకు విక్రయించుకునేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే మార్కెట్ యార్డులో తాగునీరు, పారిశుధ్యం, రహదారి సదుపాయాలు, గోదాముల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. రైతుల సంక్షేమం, వ్యాపారుల సౌకర్యం, మార్కెట్ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేసిన సేవలను గుర్తించి తనను మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆట శ్రీనివాస్ గౌడ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని ఆయన అన్నారు. ఆయన వెంట పటాన్ చెరువు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడిదల మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, దోమడుగు మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా అమలు చేయాలి

- యూరియా యాప్ తొలగించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు రక్షణ సమితి నాయకుల డిమాండ్



**సిద్ధిపేట మార్చి 13 (సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు పంటలకు మాత్రమే రైతు భరోసా ఇచ్చి, మిగిలిన మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వకపోవడం ద్వారా రైతులను చిన్నచూపు చూస్తోందని రైతు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో రైతు సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారెడ్డి రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు అన్ని పంటలకు సమానంగా భరోసా కల్పించే విధంగా రైతు భరోసా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం అమల్లో ఉన్న యూరియా యాప్ వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎరువుల కొనుగోలులో సాంకేతిక సమస్యలు తలెత్తుతూ రైతులకు ఇబ్బందులు కలుగుతున్నందున యూరియా యాప్‌ను వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి వ్యవసాయానికి ప్రోత్సాహం కల్పించాలన్నారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పలువురు రైతు సంఘాల నాయకులు విష్ణు వర్దన్ రెడ్డి, పోతుగంటి వెంకట్రాంరెడ్డి,భైరవ రెడ్డి, శ్రీరాం రెడ్డి, రవీందర్ రెడ్డి,భూపతిరెడ్డి, యధం రావు, రామచందర్ రావు,పులి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లేకుండా కట్టెలపై ప్రసాదాలు తయారీ





**పాపన్నపేట,మార్చ్ 13 సిరి న్యూస్.** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వనదుర్గ మాత ఆలయం వద్ద గ్యాస్ కొరతతో కట్టెల పొయ్యిల పై ప్రసాదం తయారీ చేస్తున్నట్లు ఆలయ ఈఓ వీరేశం తెలిపారు. దేవాలయ వద్ద ప్రసాదాల తయారీకి నిత్యం గ్యాస్ సిలిండర్లని వాడడం జరుగుతుందని, కాగా ఇప్పుడున్న పరిస్థితుల అనుగుణంగా గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ఇబ్బంది పడడంతో పాటు నేటి నుంచి కట్టెల పొయ్యిల పై ప్రసాదం చేయాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దేవస్థానం వద్ద గ్యాస్ సిలిండర్ల సరఫరా అందించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

# ప్రజలు వంట గ్యాస్ కొరకు ఆందోళన చెందవద్దు

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి




**సిద్దిపేట మార్చి 13 (సిరి న్యూస్)** ప్రభుత్వం జిల్లాకు అవసరమైన వంట గ్యాస్ సరఫరా చేస్తుందని ప్రజలెవరు వంటగ్యాస్ కొరకు ఆందోళన చెందరాదని జిల్లా కలెక్టర్ కే. హైమవతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కే. హైమావతి జిల్లా ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ మన జిల్లాలో 03 లక్షల 32 వేల 850 డొమెస్టిక్ వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, దాదాపు 1500 కమర్షియల్ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని గతంలో ప్రభుత్వం సరఫరా చేసిన విధంగానే ఇప్పుడు కూడా మన జిల్లాకు అవసరమైన వంట గ్యాస్ ను ప్రభుత్వం ఎలాంటి ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తుందని అన్నారు. ఎప్పటిలాగే మన జిల్లా ప్రజలకు అవసరమైన స్థాయిలో వంట గ్యాస్ సరఫరా చేస్తున్నందున ప్రజలు అనవసర భయాందోళనలకు గురై ఎక్కువ సిలిండర్ లను బుక్ చేసుకోరాదని అన్నారు. ఎక్కువ సిలిండర్లను బుక్ చేసుకోవడం వలననే ఇబ్బందులు తలెత్తుతాయి కాబట్టి ప్రజలు వంటగ్యాస్ విషయంలో ఎలాంటి ఆందోళన చెందరాదని సూచించారు. అదేవిధంగా కమర్షియల్ వంట గ్యాస్ ను కూడా సరఫరా చేస్తామని తెలిపారు.

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు




**కొల్చారం మార్చి 13 ,(సిరి న్యూస్)** 2026 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాధికారి ఉమారాణి తెలిపారు. కొల్చారం మండలంలో మొత్తం నాలుగు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో కలిపి మొత్తం 690 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు ,ఇతర మౌలిక వసతులు అన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయడానికి తగిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. అలాగే, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులు సహకరించాలని ఆమెకోరారు. ఫోటో 13 ఎన్ఎస్పి 400 రంగంపేటలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ ఉమారాణి

# భారతినగర్ అభివృద్ధిపై సింధు ఆదర్శ్ రెడ్డి అధికారులతో భేటీ



**రామచంద్రపురం(సిరి న్యూస్ 13):** పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని భారతినగర్ డివిజన్ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఉన్నతాధికారులను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా సింధు సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ను కలిసి భారతినగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీ రైతు బజార్‌లో దుకాణాల కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అలాగే డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్‌బీ పనులను త్వరితగతిన పరిశీలించి సంబంధిత శాఖకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే భారతినగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అండర్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులపై హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసి చర్చించారు. ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియా, ఎంఐజీ కాలనీ ప్రాంతాల్లో అండర్ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు ఇంకా పూర్తికాకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరగా, సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేస్తామని ఎండీ అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

- పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి



**వెల్దుర్తి మార్చి 13,(సిరి న్యూస్ ):** నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల కోసం వెల్దుర్తి మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యా అధికారి బుచ్చ నాయక్ చీఫ్ సూపర్డెంట్లు సాంబయ్య, రామ గౌడ్, లు తెలిపారు. మండలంలోని వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 249 , కుక్కునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 156 మొత్తం 405 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారన్నారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తగినంత మంది సిబ్బందిని నియమించామని, పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని ఆయన పేర్కొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.